జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా ఖాదర్‌ఖాన్

ఖాదర్‌ఖాన్‌ను సన్మానిస్తున్న నాయకులు

రాయచోటి: కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షునిగా పఠాన్ ఖాదర్ ఖాన్‌ను అధిష్టానం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నియోజకవర్గం ఎస్.అల్లాబకాష్ అన్నారు. గురువారం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తల సమావేశంలో ఖాదర్ ఖాన్‌కు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఖాదర్ ఖాన్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి పదవిని కట్ట పెట్టినందుకు అధిష్టానం నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం రాయచోటి ఇన్‌ఛార్జికి పూలమాలవేసి సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ఎస్‌సి కిసాన్ సెల్ అధ్యక్షులు చెన్న కృష్ణ, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి ఖదీర్ ,లక్కిరెడ్డిపల్లి మండలాధ్యక్షుడు రమణ, రామాపురం మండల అధ్యక్షులు మునీర్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు రామదాసు, పట్టణ అధ్యక్షులు ఖాదర్ ఖాన్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు భగత్‌సింగ్

సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు

రాయచోటి : భగత్‌సింగ్ చిత్రపటానికి నివాళి అరిస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

పోరాట యోధుడు భగత్ సింగ్ అని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు అన్నారు. గురువారం స్వాతంత్ర్య సమర యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖదేవ్‌ల 92వ వర్ధంతి సభ స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో నిర్వహించారు. అమరవీరుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 23 ఏళ్ల వయసులోనే సోషలిజమే భారతదేశానికి అంతిమ లక్ష్యం అని నమ్మి స్వాతంత్ర్యం కోసం పోరాడి ప్రాణత్యాగం చేసిన విప్లవ యోధులు భగత్‌సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌లన్నారు. వారిని నిర్దాక్షిణ్యంగా ఉరి తీసినా స్వాతంత్ర్య పోరాటాన్ని బ్రిటిష్ వలసవాద ప్రభుత్వం ఆపలేక పోయిందన్నారు. భగత్‌సింగ్ మరణించిన తరువాత 16 ఏళ్ల పాటు దేశం నలుమూలలా పోరాటాలు వెల్లువెత్తాయని తెలిపారు. వీర తెలంగాణ పోరాటం, చల్లపల్లి జమీందారీ, కూలి పోరాటాలు, రైతాంగ పోరాటాలు, సైనికుల పోరాటాలతో సహా బ్రిటిష్ ప్రభుత్వాన్ని ఉక్కిరి బిక్కిరి చేసి దేశాన్ని వదిలి వెళ్లకతప్పని పరిస్థితికి తీసుకెళ్ళాయని, ప్రజా పోరాటాలకు ఎదురు లేదని నిరూపించాయని అన్నారు. బిజెపి అధికారంలోకి వచ్చాక బ్రిటిష్ పాలనలాగే మోదాని పాలనను తీసుకొచ్చిందని, దేశ ప్రజల సంపదను, ప్రకృతి వనరులను కార్పొరేట్లకు దోచిపెడుతోందని విమర్శించారు. హిండెన్‌బర్గ్ నివేదికతో మోసం బయటపడినా ఇప్పటికీ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిస్సిగ్గుగా అదానీ కోసమే పని చేస్తున్నాయని విమర్శించారు. సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు ఎ.రామాంజులు మాట్లాడుతూ మరణించే కొద్ది సమయం ముందు కూడా భగత్‌సింగ్ లెనిన్ వ్రాసిన రాజ్యం విప్లవం పుస్తకాన్ని అధ్యయనం చేశారని, ఆ సమయంలో కూడా దేశ ప్రజల భవిష్యత్తు బాగుండాలంటే ఏం చేయాలన్న ఆలోచన తప్ప తన ప్రాణం గురించి ఆలోచించలేదన్నారు. స్వాతంత్ర్యం కోసం భగత్‌సింగ్‌తోపాటు రాంప్రసాద్ బిస్మిల్, అష్మతుల్లా ఖాన్ వంటి ఎంతోమంది అమర వీరులు మతాలకతీతంగా పోరాటాలు చేశారన్నారు. భగత్‌సింగ్ ఆశయాలను కొనసాగిస్తామని ప్రతిజ్ఞ చేశామని, ప్రతి ఒక్కరూ తమ బిడ్డలను వ్యక్తిగత స్వార్థం కోసం కాకుండా దేశంకోసం, ప్రజల కోసం ఆలోచించేలా తీర్చిదిద్దాలన్నారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు రామచంద్ర, షరీఫ్, సిఐటియు నాయకులు ఖాజాబీ, అరుణ, సిద్దమ్మ, అంజలి పాల్గొన్నారు. **ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో...:** భగత్‌సింగ్ నుంచి ప్రశ్నించడం, పోరాడటమే నేటి యువత నెరవేర్చుకోవాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరసింహ అన్నారు. పట్టణంలోనీ ఎస్.వి.విద్యా మందిర్‌లో విద్యార్థులతో కలిసి భగత్‌సింగ్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ వారు దోపిడిని ఎదిరించి, సామ్యావాదమే లక్ష్యంగా స్వాతంత్రోద్యమ పోరులో 23 ఏళ్ల వయస్సులోనే దేశం కోసం ఉరికంబం ఎక్కిన యువకిషోరం మన భగత్ సింగ్ అని కొనియడారారు. ప్రభుత్వ, ఎయిడెడ్ విద్యాసంస్థల మూత, నూతన విద్యావిధానంతో ఆ శాస్త్రీయ విద్యను మన మీద రుద్దుతున్నారని పేర్కొన్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు రెడ్డప్పరెడ్డి, ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు. **రాజంపేట అర్బన్ :** జాతీయ స్వాతంత్రోద్యమ యువ విప్లవ కెరటాలు భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్ దేవ్ త్యాగాలను స్మరించుకుందామని వారి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పురుషోత్తంరెడ్డి పిలుపునిచ్చారు. భగత్ సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 92వ వర్ధంతి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ చంద్రశేఖరరావు, అధ్యాపకులు బి.నాగరాజు, కె.రమణ, రాజమోహన్‌రెడ్డి, మండల కమిటీ సభ్యులు వెంకటసుబ్బమ్మ, ప్రేమేశ్, శ్రీహరి, హరిశ్చంద్ర, చిన్నరామయ్య పాల్గొన్నారు.

విశాఖ జి-20 సదస్సుకు
మైదుకూరు వెదురు ఉత్పత్తులు

ఆధునిక ఉత్పత్తులపై నైపుణ్య శిక్షణ

ప్రజాశక్తి-చాపాడు

ఆధునిక వెదురు ఉత్పత్తుల తయారీకి మైదుకూరులోని మార్కెట్ యార్డ్ ఆవరణం వేదికగా మారింది. వెదురు ఉత్పత్తి దారులకు నైపుణ్య శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. వెదురు వృత్తిదారుల సంక్షేమ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మేదర వృత్తి కలవారికి అవగాహన కల్పించి వివిధ రకాల వెదురు ఉత్పత్తులను సిద్ధం చేయిస్తున్నారు. వెదురు ఉత్పత్తులను త్వరలో గ్రీన్ సిటీ విశాఖలో జరగబోయే పర్యావరణ జి-20 సదస్సులో ఫ్లవర్ వాజ్‌లు, రోడ్ల వెంబడి అలంకరణకు ఈ వెదురు ఉత్పత్తులను వినియోగించనున్నట్లు తెలుస్తున్నది. రాయచోటి, మదనపల్లె, మైదుకూరు ప్రాంతానికి చెందిన వెదురు ఉత్పత్తిదారులను గుర్తించి వారికి శిక్షణ ఇచ్చి వివిధ రకాల ఉత్పత్తులను తయారు చేయిస్తున్నారు. ఫ్లవర్ వాజ్‌లు, రోడ్డు వెంబడి అలంకరణకు ఉపయోగపడే డ్రమ్ములు, గంపలు సిద్ధం చేయించి వాటికి రంగులు వేయిస్తున్నారు. వెదురు ఉత్పత్తులు తయారు చేసిన కళాకారులకు రోజువారి వేతనంతో పాటు సర్టిఫికెట్ అందజేస్తున్నారు. బాంబో మిషన్ వెదురు ఉత్పత్తుల అభివృద్ధి సంస్థ మేదర వృత్తిపై ఆధారపడే వారిని గుర్తించి వారిని ప్రోత్సహించేందుకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. వెదురు ఉత్పత్తులను ఉపయోగించడం వలన ప్లాస్టిక్ వలన కలిగే నష్టాలను తగ్గించుకోవచ్చు. దీని ద్వారా వెదురు ఉత్పత్తిదారులకు ఆదరణ లభిస్తున్నది. పర్యావరణ జి-20 సదస్సుకు మైదుకూరు నుంచి వెయ్యి వెదురు ఉత్పత్తులను సిద్ధం చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

శిక్షణ ఉపయోగకరంగా ఉంది

గత ఎన్నో ఏళ్లుగా వెదురు ఉత్పత్తులను తయారు చేస్తున్నాం. మార్కెటింగ్‌పై అవగాహన లేకపోవడంతో తక్కువ ధరలకే ఉత్పత్తులను అమ్ముకునే వాళ్ళం. ఆధునిక వెదురు ఉత్పత్తులపై నైపుణ్య శిక్షణ ఇస్తుండటం వలన ఉపయోగకరంగా ఉంది. రోజుకు రూ.1500 వరకు ఉపాధి అందు తుంది. శిక్షణలో వివిధ రకాల భిన్న ఉత్పత్తులు సిద్ధం చేసే అవగాహన కల్పించారు.

- రామయ్య, వెదురు కార్మికుడు.

ఆధునిక ఉత్పత్తులపై శిక్షణ

ఆధునిక వెదురు ఉత్పత్తులపై శిక్షణ ఇస్తూ నైపుణ్యతను పెంచే ప్రయత్నం చేస్తున్నాం. గతంలో వెదురుతో వివిధ రకాల వ్యవసాయ ఉపయోగ పదార్థాలను తయారు చేసేవారు. వారికి కొంత శిక్షణ ఇచ్చి అలంకరణ పదార్థాలు చేయిస్తున్నాం. జి-20 సదస్సుకు వెదురు ఉత్పత్తులను సిద్ధం చేయిస్తున్నాం. శిక్షణతో పాటు ఉపాధి, మార్కెటింగ్ అవకాశాన్ని కల్పిస్తున్నాం.

- రాఘవేంద్ర, ఎన్‌జిఒ ప్రెసిడెంట్.

గడువులోగా రీ సర్వే పనులు పూర్తి : కలెక్టర్

ప్రజాశక్తి-రాయచోటి

గ్రామాలలో రీ సర్వే పనులను సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ గిరీష అధికారులకు ఆదేశించారు. గురువారం కలెక్టరేట్‌లోని వీడియో కాన్ఫరెన్స్ హాలులో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హద్దు రాళ్ల నాటే ప్రక్రియ, గ్రౌండ్ ట్రూతింగ్, డ్రోన్ ఫ్లయింగ్ ప్రక్రియలను వేగవంతం చేయాలని సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ ఎడిని ఆదేశించారు. అంతకు ముందు విజయవాడ నుంచి విసి ద్వారా సిసిఎల్ఎ స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి.సాయి ప్రసాద్ మాట్లాడారు. గ్రామాల్లో రీ సర్వే పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. నాణ్యతా ప్రమాణాల తనిఖీ, గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ఒఆర్, డ్రోన్ ఫ్లయింగ్ తదితర ప్రక్రియలను వేగవంతం చేయాలన్నారు. నిర్దేశించిన గడువులోగా గ్రౌండ్ ట్రూతింగ్ ప్రక్రియను పూర్తి స్థాయిలో చేపట్టేలా చర్యలు తీసుకోవాలన్నారు. హద్దురాళ్లు నాటే ప్రక్రియను త్వరగా పూర్తి చేయాలన్నారు. డ్రోన్ ఏరియల్ ఫ్లయింగ్ సకాలంలో పూర్తి చేయాలన్నారు. బౌండరీ కన్ఫర్మేషన్, ఏరియా వ్యాలీడేషన్, సర్వే కంప్లిషన్, ఫైనల్ రెవెన్యూ రికార్డు నిర్దేశించిన గడువులోగా యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. గ్రౌండ్ ట్రూతింగ్, ఫైనల్ ఆర్ ఓఆర్, 13 నోటిఫికేషన్ తదితర ప్రక్రియలన్నీ కూడా పురోగతి కనిపించాలని సూచించారు. సమావేశంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారీయా, డిఆర్ఓ సత్యనారాయణ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్ ఎడి జయరాజ్ పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ గిరీష

సమావేశంలో మాట్లాడుతున్న డిఎల్‌పిఒ జయకుమారి

చెత్త సంపదతో పంచాయతీల అభివృద్ధి

- డిఎల్‌పిఒ జయకుమారి

ప్రజాశక్తి-వాల్మీకిపురం

పంచాయతీల్లో చెత్తను సేకరించి, తద్వారా సంపదను సృష్టిస్తే పంచాయతీలు అభివృద్ధి చెందుతాయని మదనపల్లి డివిజన్ డిఎల్‌పిఒ జయకుమారి అన్నారు. గురువారం స్థానిక బోగంపల్లి ప్రాజెక్టు సమీపంలో మదనపల్లి డివిజన్ స్థాయిలో ఆరు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తడి చెత్త, పొడి చెత్త ద్వారా సంపదను సృష్టిస్తే పంచాయతీకి మంచి లాభాలు వస్తాయన్నారు. తద్వారా పట్టణాలు, గ్రామాలు సైతం పరిశుభ్రంగా ఉంటాయన్నారు. అన్ని పంచాయతీల్లోనూ తడి చెత్త, పొడి చెత్తను వేరు వేరుగా సేకరించి, సంపదను సృష్టించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో షబ్బీర్ అహ్మద్, సర్పంచ్ గంగులమ్మ, ఉపసర్పంచ్ కేశవ రెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ ఎఇ మిథున్ చక్రవర్తి, ఈఓపిఆర్‌డి శకుంతల, ఇఒ ఉదయ్ కుమార్, వాల్మీకిపురం, బి.కొత్తకోట, కలికిరి పంచాయతీల సర్పంచ్‌లు, కార్యదర్శులు, పంచాయతీ కార్మికులు పాల్గొన్నారు.

పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్‌కు సన్మానం

ప్రజాశక్తి-మదనపల్లె అర్బన్

పట్టణంలోని నీరుగట్టువారిపల్లె చౌడేశ్వరిదేవి, అనపగుట్టలోని శ్రీకృష్ణ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ప్రముఖ పారిశ్రామికవేత్త రామచంద్ర యాదవ్‌ను నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో పాలరమేష్ యాదవ్, ఉత్తన్న, ఓర్సు వీర భాస్కర్, బొగ్గు భాస్కర్, రాజులతోపాటు రామచంద్ర యువసేన సభ్యులు, ఆయన అభిమానులు పాల్గొన్నారు.

పేదలకు అన్నదానం

మదనపల్లె అర్బన్: శ్రీచౌడేశ్వరి అమ్మవారి జ్యోతి ఉత్సవాల్లో భాగంగా చౌడేశ్వరి ఆటో డ్రైవర్స్ యూనియన్ ఆధ్వర్యంలో అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. గురువారం మధ్యాహ్నం ఆలయం వద్ద యూనియన్ కార్యదర్శి అశోక్ బాబు ఆధ్వర్యంలో గౌరవ అధ్యక్షులు జి.కృష్ణమూర్తి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాము ప్రతి ఏటా జరిగే అమ్మవారి ఉత్సవాలకు తరలివచ్చే భక్తులకు ఆకలి తీర్చడం కోసం మూడేళ్లుగా కార్యక్రమాన్ని అనవాయితీగా నిర్వహిస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో కోశాధికారి ఆంజనేయులు, జాయింట్ సెక్రటరీ ముని ప్రసాద్, రాధాకృష్ణ, వెంకట స్వామి, శ్రీనివాసులు, కృష్ణారెడ్డి, రవి, రెడ్డిశేఖర్, శ్రీరాములు, పలువురు యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

గెలుపొందిన విద్యార్థులతో కళాశాల సిబ్బంది

క్రీడల్లో ఎఐటిఎస్ విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-రాజంపేట అర్బన్

అన్నమాచార్య ఇంజినీరింగ్ కళాశాలలో విద్యనభ్యసిస్తున్న విద్యార్థులు వివిధ క్రీడలలో పాల్గొని ప్రతిభ కనబరిచారని కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎస్ఎంవి.నారాయణ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తిరుపతి జిల్లాలోని ఆదిశంకరా ఇంజినీరింగ్ కళాశాలలో నిర్వహించిన జెఎన్‌టియుఎ-11 క్రీడా పోటీలలో బాల్‌బ్యాడ్మిటన్‌లో ద్వితీయ బహుమతి, కడప జిల్లా ప్రొద్దుటూరులోని వాగ్దేవి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సస్ ఇన్వైటీస్-2 కే23లో క్రికెట్‌లో ప్రథమ బహుమతి, కబడ్డీలో ద్వితీయ బహుమతి, వాలీబాల్‌లో ద్వితీయ బహుమతి సాధించిన విద్యార్థులను కళాశాల ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ చొప్పా అభిషేక్‌రెడ్డి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో కూడా రాణించడం చాలా ముఖ్యమని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో క్రీడలకు కూడా మంచి భవిష్యత్తు ఉందన్నారు. విద్యార్థులు కళాశాల అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని విద్యలో, క్రీడలలో బాగా రాణించి తల్లిదండ్రులకు, కళాశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కళాశాల విద్యార్థుల సౌకర్యార్థం కళాశాలలో పెన్సింగ్, ఫ్లెడ్ లైట్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం కళాశాల వైస్ చైర్మన్ చొప్పా ఎల్లారెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల అభివ ృద్ధికోసం తమ కళాశాలలో అన్ని వసతులను ఏర్పాటు చేస్తున్నామని, విద్యార్థులు తమ కళాశాలలోని వసతులను సద్వినియోగం చేసుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ బి.నాగముని, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



కరపత్రాలను ఆవిష్కరిస్తున్న టిటిడి అధికారులు, ప్రజాప్రతినిధులు

బ్రహ్మోత్సవాల కరపత్రాలు ఆవిష్కరణ

ప్రజాశక్తి-వాల్మీకిపురం

వెయ్యేళ్లకు పైగా చరిత్ర కలిగిన వాల్మీకిపురం శ్రీ పట్టాభిరాముడి వార్షిక బ్రహ్మోత్సవాలను ఘనంగా నిర్వహిద్దామని టిటిడి డిప్యూటీ ఇఒ వరలక్ష్మీ అన్నారు. గురువారం స్థానిక శ్రీ పట్టాభిరామాలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలకు సంబంధించిన కరపత్రాలను ప్రజాప్రతినిధులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 26వ తేది నుంచి ప్రారంభం కానున్న శ్రీ పట్టాభిరాముడి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తున్నామన్నారు. ఏప్రిల్ 1న జరగనున్న శ్రీ సీతారాముల కల్యాణోత్సవానికి తోట వీధిలో ఆరు బయట ఉన్న టిటిడి స్థలాన్ని ముస్తాబు చేస్తున్నామన్నారు. 2వ తేదీ రథోత్సవం, 3వ తేదీ పార్వేట ఉత్సవం, 5వ తేదీ పుష్పయాగంతో వార్షిక బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ ముని చెంగల్‌రాయులు, సిబ్బంది దుశంత్, నాగరాజు, జడ్‌పిటిసి నిర్మల, సర్పంచ్ గంగులమ్మ, మానవతా సంస్థ జిల్లా అధ్యక్షులు క్రిష్ణమూర్తి, వైసిపి నాయకులు చింతల ఆనందరెడ్డి, కేశవరెడ్డి, నీళ్లభాస్కర్, ఆనంద్, సురేష్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రభుత్వాస్పత్రి అభివృద్ధికి రూ.ఆరు లక్షల నిధులు

వాల్మీకిపురం: వాల్మీకిపురం ప్రభుత్వాస్పత్రి మౌలిక వసతుల కల్పనకు ఆరు లక్షలు నిధులు మంజూరైనట్లు ఎపిఎండిసి ఇఇ ధనుంజయరెడ్డి తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఆయన సందర్శించి, మౌలిక వసతుల కల్పనపై చర్చించారు. అనంతరం మౌలిక వసతులకు మంజూరైన రూ.ఆరు లక్షల నిధులు మరమ్మత్తులకు, తదితర వాటికి ఉపయోగించాలని సూచించారు. అనంతరం ఆసుపత్రి ప్రాంగణంలో నిర్మాణంలో ఉన్న 50 పడకల ఆసుపత్రిని పరిశీలించి, ఆసుపత్రిని త్వరితగతిన పూర్తి చేయాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఇ కరీముల్లా, జెఇ ముస్తాఫా, ఆసుపత్రి సూపరింటెండెంట్ ఫైరోజా బేగం, సిబ్బంది పాల్గొన్నారు.

రక్తదాన శిబిరానికి స్పందన

మదనపల్లె అర్బన్: మైఫోర్స్ మహేష్ పుట్టిన రోజు పురస్కరించుకుని జిల్లా ఆసుపత్రి బ్లడ్ బ్యాంకు అభిమానులు, జనసేన పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో రక్తదానం చేశారు. చిత్తూరు బస్టాండు సర్కిల్ వద్ద అన్నదానం నిర్వహించారు. సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటిపేరును మైఫోర్స్‌గా మార్చుకుని సేవా కార్యక్రమాలు నిర్వహించే జనసేన పార్టీ దక్షిణ రాయల కోస్తా పార్లమెంటరీ సమన్వయ కర్త మైఫోర్స్ మహేష్ మరిన్ని పుట్టిన రోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. మహేష్ చేసే సేవా కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్‌లోనే కాకుండా కర్ణాటకలో కూడా ప్రాచుర్యం పొందాయన్నారు. తనకు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపిన వారికి మహేష్ కృతజ్ఞతలు తెలిపారు.

రక్తదానం చేస్తున్న మహేష్ అభిమానులు

నేటి నుంచి రంజాన్ ఉపవాస దీక్షలు

ప్రజాశక్తి-రాయచోటి టౌన్

రంజాన్ ఉపవాస దీక్షలు శుక్రవారం నుంచి ప్రారంభం కానున్నాయి. తెల్లవారుజామున ముస్లిము సోదరులు చేసే ప్రార్థనలతో రంజాన్ మాసం ప్రారంభం అవుతుంది. గురువారం రాత్రి ఇషా నమాజ్ అనంతరం తరావీ నమాజ్‌తోపాటు మరుసటి రోజు శుక్రవారం వేకువ జాము నుంచి ఉపవాస దీక్షలు ప్రారంభమవుతాయని మత పెద్దలు హఫీజ్ మౌల్వి మొహమ్మద్ ఇలియాస్ ఖాస్మీ పేర్కొన్నారు. వేకువ జామున సహరి పూర్తి చేయాల్సిన సమయం 5.07 గంటలు కాగా, ఉపవాస దీక్ష విరమించాల్సిన సమయం సాయంత్రం 6.32 గంటలని తెలిపారు. నేలరోజుల పాటు కఠోర దీక్షలు, దాన ధర్మాలు చేస్తారన్నారు.

మాజీ సిఎం కిరణ్‌ను కలిసిన పీలేరు నాయకులు

ప్రజాశక్తి-పీలేరు

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నల్లారి కిరణ్ కుమార్‌రెడ్డితో పీలేరు నియోజకవర్గం నాయకులు, నల్లారి అభిమానులు భేటీ అయ్యారు. గురువారం రాత్రి హైదరాబాదులో జరిగిన తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నల్లారి కిషోర్ కుమార్‌రెడ్డి కుమార్తె వివాహ కార్యక్రమంలో పాల్గొనేందుకు వెళ్లిన నియోజకవర్గ నాయకులు హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని మాజీ ముఖ్యమంత్రి నివాసానికి వెళ్ళి ఆయన్ను మర్యాదపూర్వకంగా కలిశారు. మాజీ సిఎంతో భేటీ అయిన వారిలో కలికిరి, కె.వి.పల్లె మండలాల నాయకులు, ధరణి హోటల్ యజమాని పులి సత్యనారాయణరెడ్డి, పాల డైరీ శివారెడ్డి, స్టోర్ డీలర్ సత్యారెడ్డి, రైతు అమర్నాథ్ రెడ్డి ఉన్నారు.

మాజీ సిఎం కిరణ్‌కుమార్‌రెడ్డితో నియోజకవర్గ నాయకులు

క్షయ వ్యాధిని అంతమొందిస్తాం

- రాష్ట్ర క్షయ నివారణ అధికారి డాక్టర్ టి.రమేష్

ప్రజాశక్తి - రాయచోటి టౌన్

క్షయ వ్యాధిని అంతమొందిస్తామని రాష్ట్ర క్షయ నివారణ అధికారి డాక్టర్ టి.రమేష్ అన్నారు. గురువారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మరో రెండున్నర ఏళ్ళల్లో టిబి (క్షయ) వ్యాధి రహిత భారత్ (టిబి ముక్త్ భారత్)గా దేశాన్ని తయారు చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని చెప్పారు. ప్రపంచ క్షయ నివారణ నివారణ దినోత్సవం మార్చి 24 సందర్భంగా అన్ని గ్రామాలలో వైద్య సిబ్బంది ఈనెల 13 నుంచి 24 వరకు ఇంటింటికి వెళ్లి క్షయ అనుమానితులను గుర్తిస్తూ పరీక్షలు చేసి క్షయ నిర్ధారణ అయితే చికిత్స అందిస్తున్నారు. క్షయ అనేది అంటువ్యాధి అని, ఇది గాలి ద్వారా ఒక క్షయ వ్యాధి గ్రస్థుడు దగ్గినా, తుమ్మినా వారి నుంచి ఇంకొకరికి వ్యాపిస్తుందని చెప్పారు. రోగ నిరోధక శక్తి తక్కువ ఉన్నవారికి, ఎచ్ఐవి వ్యాధి గ్రస్థులకు క్షయ త్వరగా సంక్రమిస్తుంది అని తెలిపారు. క్షయ వ్యాధిని సమూలంగా నిర్మూలించేందుకు ప్రభుత్వం అనేక కార్యక్రమాలు నిర్వహిస్తోందని చెప్పారు. వ్యాధి గ్రస్థులకు మందులతో పాటు బలవర్ధకమైన పోషకాహారం అవసరం అని తెలిపారు. దాతల సహకారంతో రోగి అంగీకారంతో దేశ వ్యాప్తంగా ప్రధానమంత్రి - టిబి ముక్త్ భారత్ అభియాన్ - నిక్ష్యయ్ మిత్ర పథకాన్ని దేశ వ్యాప్తంగా గత ఏడాది సెప్టెంబర్ 9 న ప్రారంభించారని తెలిపారు. టిబి వ్యాధికి దేశంలో అధికశాతం జనాభా గురువుతున్నారని వ్యాధి 6 నెలలు క్రమం తప్పకుండా మందులు వాడుతూ సరైన పౌష్టికాహారం తీసుకుంటే నయం అవుతుందని చెప్పారు. చాలా మంది టిబి వ్యాధి గ్రస్తులు మందులు వాడుతున్నా సరైన పౌష్టికాహారం లేక ఇబ్బంది పడుతున్నారని తెలిఆపరు. టిబి సోకిన వారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, మందులను సక్రమంగా వాడితే నయం అవుతుందని చెప్పారు. సహాయం చేయదలచిన వారు యూనియన్ బ్యాంక్ అకౌంట్ నెంబర్ 777602010006158లో జమ చేయాలని కోరారు.

‘సుస్థిరాభివృద్ధి సాధనకు అత్యంత ప్రాధాన్యం’

ప్రజాశక్తి - రాయచోటి

సుస్థిరాభివృద్ధి లక్ష్యాల (ఎస్‌డిజి) సాధనకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని చీఫ్ సెక్రటరీ డాక్టర్ జవహర్ రెడ్డి తెలిపారు. గురువారం విజయవాడలోని రాష్ట్ర సచివాలయం నుంచి సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, స్కూల్ ఎడ్యుకేషన్, మహిళా, శిశు సంక్షేమ ప్రభుత్వ పథకాలు సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు, విలేజ్, వార్డు సెక్రటేరియట్, స్పందన గ్రీవెన్స్, గడప గడపకు మన ప్రభుత్వం, వివిధ ప్రభుత్వ పథకాల అమలుపై కలెక్టర్లు, జెసిలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. రాయచోటి కలెక్టరేట్ మినీ విసి హాల్ నుంచి కలెక్టర్ జెసి తమీమ్ అన్సారియా, జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా చీఫ్ సెక్రటరీ మాట్లాడుతూ జిల్లాలో సుస్థిరాభివృద్ధి లక్ష్యాలు సాధనలో ముఖ్యమైన 8 అభివృద్ధి సూచికల్లో నిర్దేశించిన లక్ష్యాలు సాధించడానికి అధికారులు కృషి చేయాలని సూచించారు. సుస్థిరాభివృద్ధి లక్ష్యాల సాధనలో భాగంగా అనీమియా నివారణా చర్యలు ముమ్మరంగా చేపట్టాలన్నారు. ఇందుకోసం గర్భిణులు, బాలింతలు, కిశోర బాలికల్లో అనీమియా బాధితులను గుర్తించి వారిలో హిమోగ్లోబిన్ శాతం పెంచే విధంగా ఫోలిక్ యాసిడ్ మాత్రలు, ఐరన్ సిరప్ వంటి వాటిని అందించి, ప్రతి నెలా వారిలో హెచ్ బి శాతం మెరుగుదల అయ్యేలా చూడాలన్నారు. తక్కువ బరువు ఉన్న పిల్లలపై ఐసిడిఎస్ అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మన బడి నాడు- నేడు పనులను త్వరగా పూర్తి చేయాలన్నారు. జగనన్న గోరుముద్దను పటిష్టంగా అమలు పరచాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా జగనన్న కాలనీలలో చేపట్టిన ఇళ్ల నిర్మాణం శరవేగంగా నిర్వహించాలన్నారు. ఫినిషింగ్ దశలో ఉన్న ఇళ్లను త్వరగా పూర్తిచేసి, వివిధ దశలో ఉన్న ఇళ్ల నిర్మాణాలను స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సేవలు, సంక్షేమ పథకాలు ప్రజలకు సంతృప్తి స్థాయిలో అందాలనే లక్ష్యం మేరకు అధికారులు నిబద్ధత, బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ సుస్థిర అభివృద్ధి లక్ష్యాల సాధనకు రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. పథకాలు, కార్యక్రమాల ఫలాలను లబ్ధిదారులకు పూర్తి స్థాయిలో అందేలా చూడటం ద్వారా ఎస్‌డిజి లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఐదేళ్ల లోపు చిన్నారులు, కిశోర బాలికలు, గర్భిణుల్లో రక్త హీనత, పోషకాహార లోపంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలన్నారు.

వైద్య సేవ అందిస్తున్న డాక్టర్ కిషోర్ కుమార్ రెడ్డి

వైద్య సేవలను సద్వినియోగం చేసుకోండి

ప్రజాశక్తి-కలకడ

ఫ్యామిలీ ఫిజిషన్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి ఎస్.కిషోర్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలంలోని గోపాలపురం, ఎర్రకోటపల్లి, బొజ్జగుంటుపల్లి తదితర గ్రామాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. గర్భిణులు, బాలింతలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలకు ఆదేశించారు. ప్రతి గర్భిణులు వారి కుటుంబ సభ్యులతో ప్లాన్ చేసుకొని వారం ముందే అడ్మిషన్ అవ్వాలని ఆదేశించారు. మాతృ శిశు మరణాలు జరగకుండా జాగ్రత్త వహించాలని తెలియజేశారు. కొన్ని అదనపు పరీక్షల కొరకు ఉన్నత స్థాయి వైద్యశాలలకు పంపినట్లు తెలిపారు. 60 సంవత్సరములు పైబడిన వారందరికీ రక్త పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపిహెచ్ఇఒ జయరామయ్య, సూపర్వైజర్ రెడ్డమ్మ, డిఇఒ రోజా, ఆరోగ్య కార్యకర్త వరలక్ష్మి రమణమ్మ, ఎంఎల్‌హెచ్‌పి రాజసులోచన, ఫైలెట్ రమేష్, ఆశా కార్యకర్తలు రెడ్డెమ్మ, గురుశ్యాంత, అమరావతి పాల్గొన్నారు.

అంగన్వాడీ పోస్టులకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-పుల్లంపేట

మండల పరిధిలో గల అంగన్వాడీ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఒ రాజేశ్వరి గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండల పరిధిలో 3 అంగన్వాడీ హెల్పర్ పోస్టులు ఖాళీలు ఉన్నట్లు ఆమె తెలియజేశారు. పుల్లంపేట 2 (ఒసి), మల్లెంవారిపల్లి (బిసి-ఎ), పాపక్కగారిపల్లి (ఎస్‌టి) మొదలగు వారికి కేటాయించారని తెలిపారు. అంగన్వాడీ హెల్పర్ పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారు పదవ తరగతి ఉత్తీర్ణులై జులై 1, 2023 నాటికి 21 సంవత్సరాలు నిండి 35 సంవత్సరాలు లోపు వయసు కలిగిన వారై, వివాహితులై, స్థానికురాలై ఉండాలని తెలిపారు. స్థానికతకు ఆధార్ కార్డు, రేషన్ కార్డ్, ఓటర్ కార్డుతో పాటు సంబంధిత తహశీల్దార్ జారీ చేసిన నివాస స్థల ధ్రువీకరణ పత్రం జతపరచాలన్నారు. మినీ అంగన్వాడీ కార్యకర్త, సహాయకురాలు పదవ తరగతి ఉత్తీర్ణత చెంది ఉండాలని, తగిన అర్హత కలిగిన అభ్యర్థులు లేకపోతే తదుపరి దిగువ తరగతులలో అత్యధిక అర్హత కలిగిన అభ్యర్థిని పరిగణలోనికి తీసుకుంటామని అన్నారు. అభ్యర్థులు పూర్తిచేసిన దరఖాస్తులు సంబంధిత సర్టిఫికెట్లతో ఈనెల 27వ తేదీ సాయంత్రం 5 గంటలు లోపల రైల్వే కోడూరు, ఐసిడిఎస్ సిడిపిఒ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. పోస్టుల భర్తీ కొరకు అమలులో ఉన్న ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం తగిన అర్హతలు, వెయిటేజీని అనుసరించి మౌఖిక పరీక్ష ద్వారా ఎంపికలు జరుగుతాయని తెలిపారు.

పోలీస్‌స్టేషన్‌కు చేరిన 'పది' ప్రశ్నపత్రాలు

ప్రజాశక్తి-గాలివీడు

ఏప్రిల్ 3వ తేదీ నుంచి జరగనున్న పదో తరగతి పబ్లిక్ పరీక్షలకు ప్రశ్నాపత్రాలు గురువారం స్థానిక పోలీస్ స్టేషన్‌కు చేరుకున్నాయి. 16 ట్రంక్ బాక్సులలో ప్రశ్నాపత్రాలను భద్రపరిచారు. ఎంఇఒ చక్రే నాయక్, డిపార్ట్మెంట్ ఆఫీసర్ వసుంధర, బాలురు ఉన్నత పాఠశాల నుంచి ఖాదర్ వలీ, కెజిబివి చీఫ్ సూపరింటెండెంట్ సుధాకర్, డిఒలు హాజరై ప్రశ్నాపత్రాలను భద్రపరిచారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి : డిపిఒ

ప్రజాశక్తి-కలకడ

ఉత్తమ ఫలితాలు సాధనకు కృషి చేయాలని విద్యార్థులకు డిపిఒ ధనలక్ష్మి ఆదేశించారు. గురువారం మండల కేంద్రమైన కలకడ కస్తూర్బా గాంధీ బాలికల గురుకుల పాఠశాలను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ ఏడాది పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కష్టపడి చదవాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులను టివి, సెల్‌ఫోన్లకు దూరంగా ఉంచి, విద్యపై మక్కువ పెంచుకునేలా చర్యలు చేపట్టేందుకు తల్లిదండ్రుల సమావేశం నిర్వహించి సూచనలు, సలహాలు ఇవ్వాలని ఆదేశించారు. ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే పాఠశాలకు, ఉపాధ్యాయులకు, విద్యార్థులకు, తల్లిదండ్రులకు, పేరు ప్రతిష్టలు వస్తాయని తెలిపారు. మెనూ ప్రకారం భోజనాలు వడ్డిస్తున్నారా లేదా భోజనాలు రుచికరంగా ఉన్నాయా లేదా అని ఆరా తీశారు. విద్యార్థుల ,ఉపాధ్యాయులు హాజరు రికార్డులను పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి రవికుమార్, ఎంపిడిఒ నారాయణ, ఎంఇఒమునీంద్ర నాయక్ , ప్రిన్సిపల్ అనిత, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

నిరుపేదలకు చీరలు పంపిణీ

వీరబల్లి : మండలంలోని సిరిగిరి కుళాయి రెడ్డి, చంద్రమ్మ దంపతులు పేద మధ్య తరగతి మహిళలకు చీరలు పంపిణీ చేయడం అభినందనీయమని ఎంపిపి గాలివీటి రాజేంద్రనాథ్‌రెడ్డి పేర్కొన్నారు. పంచాయతీలోని పుత్తవాండ్లపల్లిలో సిరిగిరి శ్రీనివాస్ రెడ్డి, దీప దంపతుల సహకారంతో ఏర్పాటు చేసిన చీరల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా దాతలు శ్రీనివాస రెడ్డి, దీప మాట్లాడుతూ మండల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని రామాలయంలో సత్యనారాయణ వ్రతం ఏర్పాటు చేశామన్నారు. ఈ వ్రతంలో పాల్గొన్న సుమారు రెండువేల మంది మహిళలకు పసుపు కుంకుమ, చీరలు అందచేసి, అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో వీరనాగిరెడ్డి, జడ్‌పిటిసి శివరాంగౌడ్, విఆర్‌డిఎస్ సురేంద్రారెడ్డి పాల్గొన్నారు.

కెజిబివి పాఠశాలలో ప్రవేశాలకు ఆహ్వానం

నిమ్మనపల్లి : మండల పరిధిలోని ముష్టూరు పంచాయతీలో గల కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయంలో 2023-24 విద్యాసంవత్సరానికి 6,11 తరగతుల్లో ప్రవేశలకు, 7,8 తరగతుల్లో ఖాళీల భర్తీలకు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపల్ మునివెంకటమ్మ తెలిపారు. ఈ నెల 27 నుంచి ఏప్రిల్ 20 వరకు ఆన్ లైన్ దరఖాస్తులు స్వీకరిస్తామని తెలిపారు. ఆసక్తి కలిగిన తల్లిదండ్రులు పాఠశాలకు వస్తే ఆన్‌లైన్ ప్రక్రియ ఉచితంగా చేయిస్తామన్నారు. దరఖాస్తు చేసుకునేందుకు విద్యార్థి ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ ఫోటోలు-2, తల్లిదండ్రుల ఆధార్, రేషన్ కార్డు జిరాక్స్ కులధ్రువీకరణ పత్రం, చిరునామా, ఫోన్ నెంబర్, ఐదవ తరగతిలో చదివిన వివరాలు, చైల్డ్ ఐడి నెంబర్, హెచ్ఎం ఫోన్ నెంబర్ తీసుకరావాలని సూచించారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి.కొత్తకోట, అన్నమయ్య జిల్లా.

బంగారు నగల వేలము ప్రకటన

ఈ క్రింద ఉదహరించిన ఖాతాదారులకు తన బంగారు ఆభరణములు హామీపై తీసుకొనిన అప్పును తిరిగి చెల్లించమని రిజిస్టర్డు డిమాండ్ నోటీసు, రిజిష్టర్డు కాషన్ అండ్ డిఫాల్ట్ నోటీసు మరియు రిజిస్టర్డు వేలం నోటీసుల ద్వారా తెలియపరచిన దర్మిలా, సదరు అప్పును తీర్చనందున సదరు ఆభరణములు/వస్తువులు అవి "ఉన్నవి ఉన్నట్లుగా" ప్రాతిపదికన, బ్యాంకు నిబంధనల ప్రకారం తేదీ 28/03/2023 మధ్యాహ్నం 1.00 గంటకు మా బ్రాంచి ఆవరణలో బహిరంగ వేలము వేయబడును. ఈ నోటీసు ఖాతాదారుడు మరణించిన యెడల వారి వారసులకు ఈ క్రింది ప్రకటన పూర్వకంగా తెలియజేయడమైనదిగా భావించవలెను. ఇదివరకు నోటీసు చేరని వారు ఇదే ఆఖరి నోటీసుగా భావించవలెను. ఈ ప్రకటన ఖర్చు అప్పుదారురే భరించవలెను. వేలంలో పాల్గొనదలచిన వారు (ఆర్‌బిఐ నిబంధనల) బ్యాంకు నిబంధనల ప్రకారం (కెవైసి) ఆధార్/ఓటర్, పాన్ కార్డులతో పాటు వేలం తేది మధ్యాహ్నం1.00గంటలోపుగా పేరు నమోదు చేసుకొని, ధరావతు సొమ్ము రూ.5000 చెల్లించవలెను. ఏ విధమైన కారణం చూపకనే వేలం షరతులు మార్చుటకు గాని, వేలం వాయిదా వేయుటకు గాని, రద్దు చేయుటకు గాని బ్యాంకు వారికి పూర్తి అధికారం కలదు. హెచ్చు పాటదారుడు మొత్తం పాట సొమ్మును అదే రోజు చెల్లించి వస్తువులను పొందవలెను. లేని యెడల ధరావతు కోల్పోవుదురు. వలేము ద్వారా లభించిన డబ్బులను మీ యొక్క ఖాతాలో జమ పరచడం జరుగుతుంది. ఇందలి ఖాతాదారునికి మా బ్యాంకులో మిగతా అప్పులు ఏవైనా ఉన్నచో పై బాకి పోగా మిగిలిన సొమ్మును ఆ ఖాతాకు సర్దుబాటు చేయబడును.

వ. నెం:	ఖాతా నెంబరు	ఖాతాదారుని పేరు మరియు చిరునామా	లోన్ తీసుకున్న తేది	బంగారు బరువు గ్రా॥
1	230330100047105	సి.విజయభాస్కర్ రెడ్డి, తండ్రి వెంకటరామిరెడ్డి బైపాస్ రోడ్డు, బి.కొత్తకోట, అన్నమయ్య జిల్లా.	05.10.2020	50

బ్రాంచ్ మేనేజర్, యూనియన్ బ్యాంక్, బి.కొత్తకోట, అన్నమయ్య జిల్లా

తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు : ఎంపిపి

ప్రజాశక్తి-కురబలకోట

ఎండాకాలం తీవ్రంగా ఉండడంతో గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని ఎంపిపి దస్తగిరి సాబ్ పిలుపునిచ్చారు. గురువారం గ్రామ పంచాయతీ సర్పంచులకు సెక్రటరీలకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిలో ఎక్కడ తాగునీటి సమస్య రాకుండా ముందస్తుగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అన్ని బోర్లు ఒక సారి పరిశీలించాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులను ఆదేశించారు. ఎండ తీవ్రంగా ఉన్న కారణంగా బ్యాంకులు, బస్టాండ్, జన రద్దీగా ఉండే చోట్లలో తప్పకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని తెలిపారు. ఉపాధిహామీ ఇటుక బట్టి పనులు చేసేవారు ఉదయాన్నే పనులు చేసుకొని మధ్యాహ్నం నిలిపేయాలన్నారు. కూలీలకు సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి రమణారెడ్డి, తహశీల్దార్ భీమేశ్వర్ రావు, ఎంపిడిఒ దిలీప్ కుమార్, డిఎల్‌డిఒ లక్ష్మీపతి, అన్ని శాఖల మండల అధికారులు పాల్గొన్నారు. **కలికిరి :** స్థానిక మండల అభివృద్ధి కార్యాలయం నందు ఎంపిపి వేంపల్లి నూర్జహాన్ ఆధ్వర్యంలో మండల స్థాయి అధికారులతో వేసవి తాపంపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి వేంపల్లి నూర్జహాన్ మాట్లాడుతూ వేసవి తాపాన్ని తట్టుకునే విధంగా పట్టణం, గ్రామస్థాయిలో సంబంధిత అధికారులు స్పందించి పట్టణంలో ప్రతి చిరు వ్యాపారస్తులు, పెట్రోల్ బంకు యాజమాన్యం ప్రతి ఒక్కరు నీటిని ఉచితంగా కష్టమర్లకు అందజేయాలని తెలిపారు. చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని, పంచాయతీ సర్పంచులు ఎక్కడైనా తాగునీటి బోరు మరమ్మతులు వస్తే వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి గంగయ్య, తాహశీల్దార్ భాగ్యలత, జడ్‌పిటిసి కాకర్ల పద్మజాల్లోక వర్ధన్, మండల స్థాయి అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

అవగాహన కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎంపిపి

'వడదెబ్బ'కు గురికాకుండా జాగ్రత్తగా ఉండాలి

తంబళ్లపల్లి : మాట్లాడుతున్న డాక్టర్ మునికుమార్

పజాశక్తి-నిమ్మనపల్లి :

ఎండ తీవ్రతకు వడదెబ్బ తగల కుండా ప్రజలు తగు జాగ్రతలు తీసుకోవాలని ఎంపిడిఒ లీలామాధవి, తహశీల్దార్ మంజుల అన్నారు. గురువారం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేసవకాలం ప్రారంభం కావడంతో ఎండలు తీవ్రతరం దాలుస్తున్నాయని, వడగడ్డ పాడిన పడకుండా ప్రజలు, వృద్ధులు, చిన్నారులు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అవసరమైతే తప్ప బయటకు రావద్దని , తరచూ నీరును అధికంగా తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏపీఎం రజిని, ఎపిఒ రమేష్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరినాథ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు. **తంబళ్లపల్లి :** రానున్న వడదెబ్బ పట్ల అధికారులు అప్రమత్తంగా ఉండి ప్రజలను చైతన్య పరచాలని కోసవారిపల్లి పిహెచ్‌సి డాక్టర్.ముని కుమార్ పేర్కొన్నారు. గురువారం ఎంపిడిఒ కార్యాలయంలో అధికారులు, పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ప్రతి పంచాయతీలోనూ అధికారులు ,పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ ఉద్యోగులు సమన్వయంతో వ్యవహరిస్తూ వైద్య సిబ్బందికి సహకరించి వడదెబ్బ కు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి పంచాయతీలోనూ వడదెబ్బ పట్ల తీసుకోవలసిన ముందు జాగ్రత్తలు గురించి వివరించి ప్రజలను చైతన్య పరచలన్నారు. అక్కడక్కడ చలివేంద్రాలు ఏర్పాటు చేయాలన్నారు. పంచాయతీ కార్యదర్శి గ్రామస్థాయి, ఇఒపిఆర్‌డి మండలస్థాయి, డిపిఒ డివిజనల్ స్థాయిలో పర్యవేక్షిస్తానన్నారు. తాహశీల్దార్ కళావతి, ఎంపిడిఒ ఆనంద్ కుమార్, ఎస్ఐ రామకృష్ణారెడ్డి, అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వైద్య సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు. **పుల్లంపేట** మండల పరిధిలోని స్థానిక ఆరోగ్య కేంద్రంలో మండల స్థాయి సమన్వయ కమిటీ సమావేశం తహశీల్దార్ నరసింహకుమార్, డాక్టర్ మనోజ్ చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ వడదెబ్బ అనేది సాధారణంగా వేసవికాలంలో వచ్చే సామాన్యమైన సీజనల్ వ్యాధి అన్నారు. ఈ వ్యాధి ఎక్కువగా ఐదు సంవత్సరాలలోపు పిల్లలకు, 65 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు దీర్ఘకాలిక వ్యాధులైన డయాబెటిస్, బిపి, స్థూలకాయం లాంటి వారికి ఎక్కువగా వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. వడదెబ్బకు గురైతే జ్వరము, తలనొప్పి, వికారము, వాంతులు, విరేచనాలు, తలలాగడం నీరసం మూత్రము పసుపు రంగులో మారుతుందని అన్నారు. వడదెబ్బకు గురైన వారిని వెంటనే చల్లటి ప్రదేశాలలో ఉంచాలని తల మెడ భాగంలో తడి బట్ట ఉంచాలని, దుస్తులు లూజుగా ఉండేటట్లు చూడాలని వీలైతే నిమ్మరసం, కొబ్బరినీళ్లు, పలుచటి మజ్జిగ ఇవ్వాలని వారు తెలిపారు. **చిట్వేలి :** మండల పరిధిలోని అన్ని శాఖల అధికారులతో తాహశీల్దార్ మురళికృష్ణ అధిక గురువారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాబోయే రోజుల్లో గడిచిన రెండు సంవత్సరాల కంటే ఎక్కువ ఉష్ణోగ్రతలు ఈ సంవత్సరం నమోదయ్యే అవకాశం ఉందని, మండలంలోని అధికారులందరూ అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఉపాధి హామీకూలీలు, వ్యవసాయ కూలీలు 10 గంటల లోపే పనులు ముగించుకోవాలని వారు తెలిపారు. ఎక్కడైనా వడదెబ్బ వలన మరణించిన వారి సమాచారం వెంటనే తెలపాలన్నారు. కార్యక్రమంలో మెడికల్ అధికారులు ఇస్మాయిల్, ఆర్ఐ శేషంరాజు, ఎపిఒ చంద్రకళ, మండల అన్ని శాఖల అధికారులు పాల్గొన్నారు.

గడువు ముగిసినా వేలం నిర్వహించని అధికారులు

- ప్రభుత్వ ఆదాయానికి గండి

ప్రజాశక్తి-బి.కొత్తకోట

పట్టణం పరిధిలోని చెన్నకేశవ స్వామి ఆలయానికి సంబంధించిన దుకాణ గదులకు గడువు తీరిపోయింది. ఆ రూములకు దేవాదాయ శాఖ అధికారులు ఇంతవరకు వేలం పాటలు నిర్వహించక పోవడంతో ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోందని పలువురు అభిప్రాయ పడుతున్నారు. గతంలో వేలంపాట ద్వారా ఈ గదులను దక్కించుకున్న గుత్తేదారులు, వీటిని వేరొకరికి దక్కకుండా చేసేందుకు ప్రయత్నం చేస్తున్నారని, అందుకే వేలం పాటలు నిర్వహించకుండా వేర్వేరు మార్గాల ద్వారా అడ్డుకుంటున్నారని అన్నారు. గడువును పొడిగించుకునేందుకు సిద్ధమైనట్లు అనుమానాలు వ్యక్తం చేశారు. ఈ విషయంలో సంబంధిత అధికారులు నోరు మెదపకపోవడంపై పలు సందేహాలకు దారితీస్తోందని అన్నారు. ఈ గదుల విషయంలో ఉన్నతాధికారులు చొరవ తీసుకొని వేలంపాటలు నిర్వహించి దేవాదాయ శాఖ ఆదాయానికి గండిపడకుండా చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

'పోషన్ పఖ్వాడ'పై అవగాహన

ప్రజాశక్తి-పుల్లంపేట

కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పోషన్‌పఖ్వాడపై ప్రజలకు అవగాహన కల్పించాలని రైల్వే కోడూరు ప్రాజెక్ట్ సూపర్వైజర్ వై.నిర్మలాదేవి పేర్కొన్నారు. గురువారం స్థానిక పివిజిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులె కృష్ణవేణి, ప్రాజెక్టు సూపర్వైజర్ వై. నిర్మలాదేవి ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతంపల్లి సచివాలయంలో సిఐటియు మండల అధ్యక్షులు వనజాకుమారి ఆధ్వర్యంలోఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ ప్రజల్లో పోషకాలను పెంపొందించేందుకు ప్రజలు చిరుధాన్యాలను వాడాలన్నారు. చిరుధాన్యాల వల్ల ఆరోగ్యంగా ఉంటారని ప్రతి ఒక్కరూ చిరుధాన్యాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. ఈనెల 20 నుంచి ఏప్రిల్ మూడో తేదీ వరకు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాజెక్టుస్థాయిలో నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రెడ్డి ప్రసాద్, ముప్పాల శివ శంకర్ రాజు, గంగనపల్లి వెంకటరమణ, సుజిత, భారతి, లక్కాకుల శ్రీనివాసులు, పిఈటి నూకల చంద్రకుమార్, అంగన్వాడి టీచర్లు ఏ. ఉమాదేవి, ఎస్, స్వరూప, జి. స్వరూప రాణి, పి, స్వర్ణలత, లక్ష్మీదేవి , సుజాత, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

వేలం పాట ఆదాయం రూ.11.91లక్షలు

ములకలచెరువు : వేలం పాటల ద్వారా పంచాయతీకి రూ.11.91 లక్షలు ఆదాయం వచ్చినట్లు పంచాయతీ కార్యదర్శి ఇబ్రహీం తెలిపారు. గురువారం స్థానిక గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఇఒపిఆర్‌టి జవహర్ బాబు, సర్పంచ్ ఆధ్వర్యంలో బహిరంగ వేలంపాట నిర్వహించారు. డైరీ మార్కెట్ గుత్తేదారుడు అత్యధి కంగా రూ.6.40లక్షలు, వారపుసంత రూ.5.51లక్షలు హెచ్చు పాటదారు దక్కించుకున్నారు. వేలంలో అధిక సంఖ్యలో గుత్తేదారులు పాల్గొనగా వారపు సంత వేలంను ఎస్.మస్తాన్ వలీ, దినసరి మార్కెట్‌ను అష్రఫ్‌ఖాన్ దక్కించుకున్నారు. ఈ వేలం పాటల ద్వారా వచ్చిన ఆదాయాన్ని పంచాయతీ అభివృద్ధి కోసం ఖర్చు చేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

ఇళ్లు కోల్పోయిన వారికి పరిహారం : ఆర్‌డిఒ

లక్కిరెడ్డిపల్లి : జాతీయ రహదారికి లక్కిరెడ్డిపల్లిలో ఇరుపక్కల ఇళ్లు కోల్పోయిన వారికి నష్టపరిహారం అందిస్తామని ఆర్‌డిఒ రంగస్వామి పేర్కొన్నారు. ఎంపిడిఒ సభా భవనంలో ఇళ్లు కోల్పోయిన 120 మంది బాధితులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం చదరపు గజానికి 4,563 అందిస్తామని బాధితులకు తెలిపారు. రోడ్డుకు ఎక్కువ స్థలాలు కోల్పోయి పూర్తిస్థాయిలో ఇల్లు కోల్పోయిన వారికి కలెక్టర్‌కు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎవరిని ఇబ్బంది పెట్టకుండా ప్రభుత్వ నిబంధన ప్రకారం నష్టపరిహారం అందిస్తామని తెలిపారు. 120 మంది డాక్యుమెంట్లను ఆయన పరిశీలించారు. అందరూ పూర్తిగా ఒప్పుకున్నాకనే రోడ్డ పనులు ప్రారంభిస్తామని, ఎవరైనా అభ్యంతరాలు ఉంటే తెలుపుకోవచ్చన్నారు. కార్యక్రమంలో ఇన్‌ఛార్జి నరసింహులు, నేషనల్ జాతీయ రహదారి ఎఇ రఘునాథ్ సర్వేయర్ కరిముల్లా, ఆర్ఐ సమ్మతకల్ పాల్గొన్నారు.

దేవాలయ భూములకు వేలం

ప్రజాశక్తి-బి.కొత్తకోట

మండల పరిధిలోని చెన్నకేశవ స్వామి, చౌళేశ్వర స్వామి ఆలయాలకి సంబంధించి మూడేళ్ల కాలపరిమితితో భూములకు వేలం పాటలను గురువారం చెన్నకేశవ స్వామి ఆలయ ప్రాంగణంలో నిర్వహించినట్లు ఇఒ మునిరాజ, టెంపుల్స్ అధికారి శశికుమార్ పేర్కొన్నారు. ఇందుకు సంబంధించిన వివరాలను వారు వెల్లడించారు. సర్వేనెంబర్ 627 ఎకరాలు 8-13 రూ.10500లకు రమణప్ప, సర్వేనెంబర్ 1726-1. ఎకరాలు 8-05 రూ.17,000లకు మధుసూదన్ రెడ్డి, సర్వేనెంబర్ 1743, ఎకరాలు 6-38 రూ.15,000లకు కాంతమ్మ, సర్వేనెంబర్ 1764-1 ఎకరాలు, 12-53 రూ.21,500లకు చంద్రమోహన్, సర్వేనెంబర్ 1840 ఎకరాలు 11-22 రూ.75,000లకు మధుసూదన్ రెడ్డి, సర్వే నెంబర్లు 737 సెంట్లు 0-28,1358, సెంటు 0-76,1744, సెంటు 0-34,1746-1, ఎకరా 1-40 రూ.4,500లకు శ్రీనివాసులు, సర్వే నెంబర్ 1847-1,ఎకరాలు 10-00 రూ.11,000లకు గంగిరెడ్డి, సర్వేనెంబర్ 18-47-1, ఎకరాలు 10-00 రూ.9,500లకి గంగిరెడ్డి, సర్వేనెంబర్ 18-47-1, ఎకరాలు 10-00 రూ.17,000లకు సురేంద్ర, సర్వే నెంబర్ 18-47-1, ఎకరాలు 7-10 రూ.25,000లకు వెంకటరమణ, చౌడేశ్వరి స్వామి సర్వే నెంబర్ 564, ఎకరాలు 8-23 రూ.6,500 వెంకట్రామి రెడ్డి, సర్వే నెంబర్ 1711 ఎకరాలు 1-29 రూ.15,500లకు రాజారెడ్డిలకు దక్కించుకున్నట్లు వారు పేర్కొన్నారు. గతంలో ఈ భూములకు వేలం పాటలు నిర్వహించగా రూ.70 వేలు ఆదాయం సమకూరగా, ప్రస్తుతం రూ.2,23,500 ఆదాయం వచ్చిందని వెల్లడించారు. గతంతో పోల్చుకుంటే ఆదాయం పెరగడంపై వారు హర్షం వ్యక్తం చేశారు.

IN THE COURT OF THE SENIOR CIVIL JUDGE : PILER
S.O.P.No. 01 of 2023

Sunanda Ali ...Petitioner
Vs
NIL. ...Respondent

జనరల్ నోటీసు

అయ్యా!
పై కనిన S.O.P.No.01 of 2023 నందు పిటిషనరు తల్లిగారైన శాంత రమేష్ సనడి గారు క్రింద షెడ్యూలులో కనబరచిన షేర్స్‌ను కొని ఉండి, తదుపరి పిటిషనరు తల్లిదండ్రులైన సనడి రమేష్ రావు & శాంత రమేష్ సనడి గార్లు తేది: 28.09.2000న రిజిస్టరు వీలునామా ద్వారా క్రింద కనిన షెడ్యూలులో కనబరచిన షేర్స్‌ను పిటిషనరు వాటాకు ఇవ్వడమైనది. అయితే సదరు సనడి రమేష్‌రావు తేది: 14. 09.2006న శాంత రమేష్ సనడి తేది: 26.11. 2021న గతించినారు. కాగా షెడ్యూలులో కనబరచిన షేర్స్ విషయమై వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయమని పిటిష నరుపై కోర్టు నందు కోరి ఉన్నారు. ఈ విషయమై ఎవరికైన ను ఎలాంటి అభ్యంతరములు ఉన్నచో, తేది: 31.03.2023న ఉదయం 10.30నిమిషములకు పై కోర్టు ఎదుట హాజరై వారి యొక్క అభ్యంతరములు తెలుపవలెను. అట్లు లేని యెడల సదరు షేర్స్ మీద పిటిషనరుకు వారసత్వ సర్టిఫికేట్ మంజూరు చేయబడును.

SCHEDULE

The following is the debt for which the certificate is applied for :
1. Name of the Scheme : UTI Flexi Cap Fund (formerly known as UTI Equity Fund)- Regular Plan- Payout.
Amount due on 03-10-2022 : Rs.3,45,594/- as on 03.10.2022.
Description and date of instrument by which the debt is secured : UTI Flexi Cap Fund (formerly known as UTI Equity Fund)-Regular Plan-Payout.

//By Order of the Court//
P. SHOWKATH ALI, M.A.,B.L.,
Advocate, Piler.

మహారాజశ్రీ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు, రాజంపేట
O.S. No: 92/2021

ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంక్, బోయనపల్లి శాఖ, రాజంపేట రెప్ బై ఇట్స్ బ్రాంచ్ మేనేజర్. ...వాది

వర్సెస్

1 పర్ని ఋషేంద్రబాబు తండ్రి చిన్న క్రిష్ణయ్య, వయసు 48 సం॥ హిందు, వ్యవసాయము, నివాసం డోర్ నెంబర్ 5/D-3. చెయ్యేరు ప్రాజెక్ట్ డ్యామ్ విలేజ్, పులపుత్తూరు పోస్టు, రాజంపేట మం, అన్నమయ్య జిల్లా.ఆం. ప్ర. ...ప్రతివాది నెం.1.

2. భీము శ్రీనివాసులరెడ్డి తండ్రి వెంకటరెడ్డి వయసు 50 సం, హిందు వ్యవసాయం, పులపుత్తూరు పోస్టు, రాజంపేట మం, అన్నమయ్య జిల్లా. ...ప్రతివాది నెం.2

దావా సమను

పై తెలిపిన వాది, ప్రతివాదులు అయిన మీపై లోనుబాకీ వసూలు నిమిత్తం, రాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు నందు దావా దాఖలు చేసియున్నారు. పై దావా విచారణ నిమిత్తం పైకోర్టు నందు 24.3.2023న వాయిదా కలదు కావున పై తెలిపి తేదీ ఉదయం 10:30 గంటలకు మీరు స్వయంగా గాని లేక మీ వకీలు ద్వారా గాని పై కోర్టు నందు హాజరై మీ ఆక్షేపణలు తెలుపు కోనవలయును. లేని యెడల మీ పరోక్షమందు తీర్మానించబడును.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
నలికిరి రెడ్డయ్య,
నాగేశ్వర్, వి.చౌదరి
వాదిపరం అడ్వకేట్స్, రాజంపేట.

మహారాజశ్రీ రాజంపేట జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
I.A. No. 34/2020
in
I.A. 426/2017 In O S:79/2012

కొట్టం షేక్ కరిముల్లా వగైరాలు రెప్రజెంటెడ్ జనరల్ పవర్ అటార్నీ హోల్డర్ షేక్ మహబూబ్ బాషా సాకిన్ శెట్టిగుంట గ్రామం, రైల్వే కోడూరు మండలం, అన్నమయ్య జిల్లా. ...పిటీషనర్లు

వర్సెస్

R5.షేక్ షహనాజ్ డాటర్ ఆఫ్ షేక్ కొట్టం అమీర్ భాషా ఒంటిమిట్ట మండలం, కడప జిల్లా గతంలో ఊటుకూరు, రాజంపేట మండలం అన్నమయ్య జిల్లా. ...రెస్పాండెంట్లు

పిటీషనర్లు, రెస్పాండెంట్ల పైన డిక్రీని రద్దు పరచమని కోరి పిటిషన్ దాఖలు చేసియుంటున్నారు సదరు విషయమై రెస్పాండెంట్స్‌కు ఎటువంటి ఆక్షేపణలున్న యెడల 04-04-2023వ తేదీ ఉదయం 10:30 గంటలకు పై కనిన కోర్టులో హాజరై మనవి చేసుకోవలయును. లేనంతట పరోక్ష మందు తీర్మానించబడునని ఖండితంగా తెలుపడమైనది.

//బై ఆర్డర్ ఆఫ్ ది కోర్టు//
పి.వల్లభరావు
బి.మోహన్ బాబు
పిటీషనర్ల పరం అడ్వకేట్స్
రాజంపేట

ప్రశంసా పత్రాలు పొందిన విద్యార్థులతో ప్రిన్సిపల్ సి.యువరాజ్

షార్ట్ ఫిల్మ్ పోటీల్లో 'మిట్స్' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-కురబలకోట

అంగళ్ళు సమీపం లోని మిట్స్ ఇంజినీరింగ్ కళాశాల బి.టెక్ విద్యార్థులు ఇటీవల కలికిరి జెఎన్‌టియు యూనివర్సిటీ కలశాలలో జాతీయస్థాయిలో నిర్వహించిన షార్ట్ ఫిల్మ్ పోటీలలో మొదటి బహుమతి పొంది ప్రతిభ కనపరిచినట్లు కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. బి.టెక్ చదువుతున్న బాషా, సద్దాం, నిరంజన్, సుబ్బాన్, నందిని, శ్రీకాంత్, మెకానికల్ అసిస్టెంట్ ప్రొఫెసర్ అమృత పాండా, జయప్రకాశ్‌లు రోడ్డు ప్రమాదాల గురించి అవగాహన కొరకై 'వేగం' అను షార్ట్ మూవీని తీసి, దానిని ఈ పోటీలో ప్రదర్శించినారు. ఈ చిత్రం చూసిన ప్రతి ఒక్కరిని కలిచివేసిందని, ఇందులో అతి వేగం వల్ల నష్టపోయిన ఒక కుటుంబం పడే వేదనను విద్యార్థులు కళ్ళకు కట్టినట్లు చూపించారని ఆయన అన్నారు. ఈ షార్ట్ ఫిలింకు జాతీయ స్థాయిలో మొదటి బహుమతి లభించిందని, రూ.500 నగదు బహుమతితో పాటు ప్రశంసా పత్రాలను అందజేసినట్లు తెలిపారు. గెలుపొందిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ డాక్టర్.ఎన్.విజయ భాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కీర్తి నాదెళ్ల, ప్రిన్సిపల్ డాక్టర్ సి.యువరాజ్, ఫిలిం మేకర్స్ క్లబ్ ఇన్‌ఛార్జి రియాజ్ అలీ అభినందనలు తెలిపారు.

చెత్త నుంచి సంపద తయారీపై శిక్షణ

ప్రజాశక్తి-కలకడ

చెత్తసంపద తయారీ కేంద్రాన్ని పరిశీలిస్తున్న డిపిఒ

చెత్త నుంచి సంపద తయారు చేయడంపై శిక్షణా తరగతులు నిర్వహించినట్లు ఎంపిడిఒ సిహెచ్ నారాయణ తెలిపారు. గురువారం మండల కేంద్రమైన కలకడ సచివాలయ పరిధిలో ఉన్న చెత్త నుంచి సంపద తయారు కేంద్రాన్ని జిల్లా పంచాయతీరాజ్ అధికారి ధనలక్ష్మి తనిఖీలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆమె పాల్గొన్నారు. గాలివీడు మండలంలోని గ్రామ పంచాయతీల పంచాయతీ కార్యదర్శులకు, సర్పంచులకు, ఉప సర్పంచ్, సచివాలయం సిబ్బంది, క్లాప్ మిత్ర, మిత్రషెడ్ లకు శిక్షణ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. జగనన్న స్వచ్ఛా సంకల్పం కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటి నుంచి తడి చెత్త, పొడి చెత్త సేకరణ, చెత్త తరలింపు, నాడెప్‌పిట్స్‌లో ఎరువును వేసి వెర్మీ తయారీ చేయు విధానం గురించి ఒక రోజు శిక్షణ కార్యక్రమం ను నిర్వహించడం జరిగిందన్నారు. శిక్షణ కార్యక్రమంలో ఎంపిపి శ్రీదేవి, ఎంపిడిఒలు కలకడ, గాలివీడు, పంచాయతీ సర్పంచ్ ప్యారి జాన్, పంచాయతీ కార్యదర్శులు నందిని,శివాజి, జానకిరామ్, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

ఎండియు ఆపరేటర్ల సమస్యలు పరిష్కరించండి

ప్రజాశక్తి-కలికిరి

ఎండియూ ఆపరేటర్ల సమస్యలను పరిష్కరించి వారిని ఆదుకోవాలని ఆ సంఘం మండల అధ్యక్షుడు మదర్ బాషా పేర్కొన్నారు. గురువారం తాహశీల్దార్ కార్యాలయంలో తాహశీల్దార్ భాగ్యలతకు కలసి వినతిపత్రం సమర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎండియు ఆపరేటర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో ఏప్రిల్ నెలలో రేషన్ కార్డుదారులకు బియ్యం పంపిణీ నిలిపివేస్తామని వినతి పత్రంలో తెలియజేశామన్నారు. ఎండియూ ఆపరేటర్లకు రావాల్సినటువంటి జీతభత్యాలు గత రెండు మాసాలుగా అందడం లేదని, అదేవిధంగా బియ్యం పంపిణీ చేసే వాహనాలకు రావాల్సిన ఇన్సూరెన్స్ పైకము ప్రభుత్వం మంజూరు చేయలేదన్నారు. మా సమస్యలను ప్రభుత్వాలు వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో ఎండియు ఆపరేటర్లు పాల్గొన్నారు.

ఘనంగా మనిషా విద్యానికేతన్ వార్షికోత్సవం

లక్కిరెడ్డిపల్లి : మండలంలోని మనిషా విద్యానికేతన్‌లో గురువారం పాఠశాల వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు కృష్ణ చైతన్య రెడ్డి అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా పాల్గొన్న కరస్పాండెంట్ శైని పాల్గొన్నారు. ప్రధానోపాధ్యాయులు కృష్ణచైతన్యరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశలోనే ఉత్తమమైన ఉన్నతమైన లక్ష్యాలను నిర్దేశించుకొని వాటిని సాధించడానికి కృషిచేయాలని అన్నారు. సమావేశం అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జగదీశ్వరి, ప్రమీలరెడ్డి, రాణి అసురుఫ్ విద్యార్థులు పాల్గొన్నారు.

వార్షికోత్సవ వేడుకల్లో ప్రధానోపాధ్యాయులు, విద్యార్థులు

క్రైం కార్నర్

నలుగురు పేకాట రాయుళ్లు అరెస్టు

ప్రజాశక్తి-సుండుపల్లి

మండల పరిధిలోని తిమ్మసముద్రం గ్రామం రెడ్డెంపల్లె వద్ద కంపచెట్లలో పేకాట ఆడుతున్న నలుగురు పేకాటరాయుళ్లను అరెస్టు చేసినట్లు ఎస్ఐ రామకృష్ణ తెలిపారు. వారి వద్ద నుంచి రూ.9080లు స్వాధీనం చేసుకున్నట్లు చెప్పారు. జూదం గ్యాంబ్లింగ్ బెట్టింగ్ వంటి అసాంఘిక చర్యలు చేస్తే చట్ట ప్రకారం కఠినమైన చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. వీరిపైన కేసు నమోదు చేసి కోర్టుకు హాజరు పరుస్తామని చెప్పారు. మండలంలో ఎక్కడైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారైనా చర్యలు తప్పవని హెచ్చరించారు.

స్థల విషయంలో ఘర్షణ : కేసు నమోదు

ప్రజాశక్తి-కలకడ

స్థల విషయంగా ఘర్షణ పడి వ్యక్తిని గాయపరిచిన వారిపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తిప్పేస్వామి తెలిపారు. మండలంలోని దొడ్డిపల్లి పంచాయతీ గోపాలపురంనకు చెందిన వర్ధంశెట్టి వెంకటస్వామి కుమారుడు గుర్రప్పను, అదే గ్రామానికి చెందిన మల్లయ్య, జయచంద్ర కొంతమంది కలిసి బస్సు షెల్టర్ ఆవరణంలో ఉన్న స్థలం విషయంగా ఘర్షణ పడి గుర్రప్పను దూషించి, దాడి చేసి గాయపరిచినందుకు గుర్రప్ప ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి-నిమ్మనపల్లి

మండలానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైన సంఘటనపై తన భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు హెడ్ కానిస్టేబుల్ నవయుగనాథ్ తెలిపారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. రాచవేటివారిపల్లి పంచాయతీ గొల్లపల్లికు చెందిన బీదం మల్లికార్జున భార్య హేమలత(27) ఈ నెల19న సాయంత్రం కుటుంబ సభ్యులకు చెప్పకుండా ఇంటి నుంచి వెళ్ళిపోయిందని అన్నారు. వీరికి కుమారుడు, కుమార్తె సంతానం ఉన్నారు. భర్త మల్లికార్జున తన భార్య కోసం చుట్టుపక్కల, బంధువుల ఇళ్ల వద్ద వెతికిన కనపడలేదన్నారు. దీనితో స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా, మహిళా భర్త ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ నవయుగనాథ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.